


"హోయ్ రిక్షా!

చెట్టంత మనిషి, పైజమా, జుబ్బా, నిలోఖ్బవటంలో దర్జా.

"హోయ్ రిక్షా .. నిన్నేనయ్యా!.."

"వత్తన్నా సార్ !...."

రిక్షా తీసుకెళ్ళి ఆపాడు ...

ఆరడుగుల దర్జా— రిక్షా ఎక్కి కూచుండి. "పోనీ !...

రిక్షా ఎక్కిన దర్జాయొక్క విలక్షణస్వభావం అర్థమయినట్లే చప్పున గెంతి సీటుమీద కూచుని పెడల్ వెయ్యటం మొదలెట్టాడు కోటిగాడు.

అతని మనసు తానుఊగింది.

ఎక్కడికో చెప్పని పాసింజరు. బేరం అడగని బేరం!

"పెద్దబేరం ... పెద్ద బేరం.... అంది మనసులోని కోరిస్.

రాణా దగ్గరవుతుండగా హాం డిల్ బారు మీద కోటిగాడి చేతులు సంకోచించాయి.

"లెఫ్ట్!"

లెఫ్టంతా కుక్కడే' ఐనా పెద్ద బేరం!

ఎగాడు కోటిగాడు పొడిగ. (అదొక ప్రశ్న',

వెనుక సీట్లో దరా నుంచి సమాధానం లేదు.

ఎక్కుడు. ఇంకా ఎక్కుడుగా ఉండగా— మూడు రోడ్ల కూడలి

"యాపక్క సార్ ?-"

"రైటు

"రైటంతా డౌను!"

దూసుకుంటూ రిక్షా— మువ్వలు గలగలమంటూ, డౌను హాయిగా ఐనా- ఎంత దూరం? (దగు ప్రశ్న వేసి లాభం వుండదు ) డౌను సాగి సింది మళ్ళ జంక్షన్

"నేరుగాపో —

ఎక్కడికి' అడక్కాడం! పెద్ద బేరం!

ఎంత? రెండా? రెండున్నరా? మూడివ్వచ్చు, ఎంతైనా పెద్దబేరం కద నిమిషాల ద టౌన్లోకి వచ్చేసిం రిక్షా (లాభ ప లు న్నప్పుడు రిక్షావాడికి గతుకుల కాగ్రోడయినా మబ్బులదారి కాగ ...)

'ఆపావు! ఆ పె సెయ్ ."

బ్రేకు కీచుమనిపించి ఆపాడు. దర్జా దిగిం వగరుస్తూ గాడు కోటగాడు.

**ఊరంతా చెడదిప్పి రాణా నుంచే ఆస్పత్రికి లాగించి...రూపాయిన్నర చేతిలో పెట్టిన గెడ్డం మనిషిని సచ్చుమనిషిగా జమ చేసుకున్నాడు కోటిగాడు. ఈ సారి ఆ మనిషి కనబడి పిలిస్తే బండి కట్టకూడదనుకున్నాడు. కానీ రెండురోజుల తర్వాత-**

ఎక్కినప్పుడున్నట్టే ఠీవిగా వున్నాడు ఆరడుగుల గడంమనిషి.

అలసటతో ఎగబీల్చుస్తూ రోడ్డు మీదే పడుకునేస్తే బాగుణ్ణని వుంది కోటిగాడికి.

"ఇదిగో!"

రూపాయి నోటు!

కోరస్ మువ్వల నవ్వడి లీలగా వినిపిస్తూ వుండి వొక్కసారిగా వికారంగా ఏయ్యవు సైరన్ కూసి నట్టనిపించింది.

"ఏందిసారిది?—"

"రూపాయి...."

"అంతదూరం దొక్కి—రూపాయా? "

"ఎంతదూరమోయ్...అలా వెళ్ళి ఇలా వచ్చాం అంతా డౌనేగా .."

"యూఁ డౌను సార్.... రాణా కాణ్ణించి ఆస్పత్రికి బొయ్యేదిడౌనా? యేం సార్.. బలే జెపారు నాదే తప్పులెండి ...వస్తులోనేమాట్లాడుకోనుం ఆ....ఐనా....యిదేంది సార్? రూపాయా? .."

"ఆపవయ్యా బాబూ.... ఆపు ... అహాఁ ... ఏవిట్నీ గోల? సరే ... ఇదిగో ...చాలా?

చేతిలో మరో పావలా పెట్టాడు.

"యిది మాత్తర మేంది సార్? గొప్పోలు గదాని బేరమాడకుండా ఎక్కించుకుంటే బాగా నే జేస్తా వుండారు రాణా కాణ్ణించి

"యింకాపవయ్యా... మళ్ళీదండకం చదివేస్తున్నావు .... ఇదిగో తీసుకో యిహ మాట్లాడకు. ఆఁ "

చకచకా (కాని అలవోకగానె) నడుస్తూ దూరమైపోయింది ఆరడుగుల దర్జా (గడ్డం)

చేతిలోని రూపాయిన్నరకేసి చూసుకున్నాడు కోడిగాడు.

దిగులనిపించింది.

"తనకి నోట్లో నాలిక లేదంటారు. నిజమేనేమో. అయినా—సాల్లే ఈపూటకి...." అనుకున్నాడు.

ఊరంతా చెడదిప్పి రాణా నుంచి ఆస్పత్రికి లాగించి.. రూపాయిన్నర చేతిలో పెట్టిన గెడ్డంమనిషిని 'సచ్చు మనిషి'గా జమచేసుకున్నాడు కోటిగాడు.

ఈసారి ఆమనిషి కనబడి పిలిస్తే —బండి కట్టకూడదనుకున్నాడు.

రెండు రోజుల తర్వాత- రాత్రి పదిన్నరకి— గెడ్డం మనిషి తారసపడనే పడ్డాడు.

"ఎయ్ రిక్షా ప్రతాప్ టాకీస్ కొస్తావా?..."

"వొస్తా సార్!" ఆటోమాటిక్‌గా వొచ్చేసింది జవాబు.

అప్పుడైనా తనను తాను నిందించుకోలేదు కోటిగాడు.

"పద పోదాం-" అంటూ ఎక్కి కూర్చున్నాడు గెడ్డం మనిషి.

ఈసారీ బేరం మాటాడలేదు.

తొక్కాడు కోటిగాడు, యాంత్రికంగా.

"యెతైనా....నేనుఅందరిబ్బావోల్ల మాదిరోన్ని కాను .... శెడ్డ మొగమాటం మనిసిని —సర్లే—కాని —" అనుకున్నాడు స్వగతంగా.

ప్రతాప్ టాకీస్- హౌస్ ఫుల్' అయింది.

టైము పదిన్నరదాటింది. మరి

'డామిట్-హౌస్‌ఫులయిపోయింది రామేరాజ్? అదీ అంతే!...."

"యింకేడికి పోవాల సార్?...

"వెంకటేశ్వరా వుంటుందా ?...

"అదీ అంతే సార్ .."

"సర్లే ...పోనీ చెప్తా ... త్రీసార్ పోనీ ..."

త్రీస్టార్‌ముందు బ్లూలైట్ వెలుగుతోంది.

"ఇక్కడే వుండు నువ్వు యిప్పుడే వొస్తా .."

త్రీస్టార్ కెళ్ళేవాడు - అంతలో వొస్తాడా? మొండిగా వుండాలి—లేకుంటే లాభం లేదు!

"లేటయిపోతాదిసార్ .... నేనెల్ పోనాల....బాడిగ ..."

"వన్‌మినిట్ .. వుండవోయ్...." నిరక్ష్యంగా వెళ్ళాడులోపలికి గెడ్డంవాడు.

అరగంటకి మళ్ళీ వొచ్చి రిక్షా ఎక్కాడు—"పోనీ—"

"యాడికి సార్ ?"

"అరె – పోనీవయా...." గొంతులో జబర్దస్తీ

"యిప్పటికే లేటయిపోతావుంది సార్!...."

"వోయ్....నీ డబ్బు లెక్కడికీ పోవుగాని....కొంచెం భోగట్టా చెప్పు .. చిలకలెక్కడుంటాయ్...."

"యేది సార్? .."

"చిలకలు ..."

అర్థమైంది. ఈ దర్జా వెనుక—చాలా వుంది. అరాచకమో.... అవినీతో....ఏదైనా! అంతే-లోకరీతి

తనకు తెలిసిన మేరకి-భోగట్టా చెప్పాడు కోటిగాడు.

"ఎక్కడ బాగుంటాయోయ్?..."

"నాకేం దెలుస్సార్.... బాబులు యెల్తుంటారు...."

"సరే-శారదాకి పోనీ...."

శారదా ముందు ఆపాడు.

"వెళ్ళి-కనుక్కురా... "

కోటిగాడి బోళాతనం ప్రమాదకరంగా పరిణమించింది. ఇటివంటివి బొత్తిగా అలవాటులేదు. ప్యాసింజర్ని చేర్చడం తప్ప-ఈ మధ్యవర్తితనం—అలవాటు లేదు

లోపలికెళ్ళి అడిగాడు.

అక్కడే పెటొచ్చావేంరా ?.... లోపలికి తీసుకురా "

లోపలికి తీసుకెళ్ళాడు. తను బైటొచ్చి నిలుచున్నాడు,

నిమిషంలో తిరిగొచ్చాడు గెడ్డం మనిషి. "అంతా నాటు... డర్టీబిచ్చెస్ ...వోయ్ .. పోనీ...."

శారదా అయింది. ఎవర్ గ్రీన్ అయింది. న్యూ మూన్ కూడా అయింది.

ఎక్కడా ఎవరూ నచ్చ లేదు బాబుకి.

"లాభంలేదు... లాభంలేదోయ్.. పోనీ "

"యెక్కడికి సార్ ?...."

"పోనీవయా...."

రిక్షా మువ్వలుపీకి అవతల పారేద్దామనిపించింది కోటిగాడికి.

ఆ ప్రమోత కష్ట కాలంలో మరీ వికారంగా అనిపిస్తుంది.

అంతవరకూ-మోగినట్టేవుండదు.

"సార్! బాడుగ విషయం అడుగుదా మనుకున్నాడు.

అయినా—మందు మీద మనిషి. క్రితంసారిలాకాదు. ఈసారి ఆ చేతికి ఎముకలేకుండా పోతుంది. అందునా చిలకల మూడ్ మీదున్నాడు.

"ఆఁ!.... ఇక్క డాపవోయ్ ..."

ఎటూ కాని చోట!

రోడ్డుకి దిగువగా వారగా—వొక బడ్డీ వుంది.

"అదిగో— ఆ బడ్డీ దగ్గిరికెళ్ళి రత్నం వున్నాడేమో చూసిరా.... వుంటే....యిట్రమ్మను ..."

అంతా అయోమయంగా వుంది. బడ్డీ దగ్గిరికెళ్ళి, లోపలి మనిషిని "రత్నం నువ్వేనా?" అనిఅడిగాడు.

"అవునూ .." అంటూనే రిక్షాకేసి దూరపు చూపు చూసి. పసిగట్టాడు వాడు.

క్షణంలో బడ్డీ దిగి రిక్షా దగ్గిరికొచ్చాడు—"మీరాసార్... వాన్నాళ్ళకి.."

"మూడ్సేం బాగులేవోయ్...."

హెహ్హె... రండిసార్...."

"కొత్తవేమన్నా .."

హెహ్హె.... దిగండ్సార్ .... రండ్సార్....మీకెందుకూ...."

"పాత మొహాలంటే మనికి రోత ....తెల్సుగా...."

"హెహ్హె.... నే చెప్తున్నాగా...."

"నువ్వు సరైన వాడివనేగా.... యేం....రాజమ్మిర్లేనా...."

"మీర్రండి చెప్తా....మీ కోసమే అన్నట్టు నిన్నే దిగింది.... ఐందరంట...."

గెడ్డంమనిషిచాలానిష్ఠూరమ్మీద అన్నట్టు రిక్షా దిగాడు.

"సార్....నా బాడిగ...."

"వుండు—వొచ్చేస్తాలే...."

రత్నం అనబడువాడు— "రిక్షా పంపిచ్చెయ్య కూడదా సార్.... కొత్త పిల్ల బలే వుంటాది...." అన్నాడు.

"అదేం కుదర్దులే.... ఎంతయినా ....మన సంగ తెలుసుగా...."

గెడ్డంవాడూ, రత్నం....బడ్డీదాటి ఆ వెనుక గుడిసెల దారంట వెళ్ళిపోయారు.

"మొహమాటానికి పోయి-ఏదో అయిందిట. ఏంచేస్తుంది ఈ చిలకల వేట?"

ఇంద్రజాలంలా ఉంది కోటి గాడికి.

బడ్డీల వెనకా ఇంత భాగోతం ఉంటుందని - వినటమే గాని- ఇదే చూట్టం, అయితే ఇలా గేనన్న మాట!

పది నిమిషాలకి రత్నం ఒక్కడూ వచ్చి బడ్డీలో కూచున్నాడు మళ్ళీని.

మరో ముప్పావు గంటకుగానీ రాలేదు గెడ్డంవాడు.

వస్తూనే రత్నంతో ఏదో వరాచికమాడాడు

జేబులోంచి ఒకనోటుతీసి ఖుషీగా అందించాడు.

"హెహ్హె.... హెహ్హె.... మళ్ళెప్పుడ్సార్?...." అన్నాడు రత్నం, బిగ్గరగానే.

"వొస్తా... మళ్ళీ రానూ ..."

కులాసాగా వచ్చి రిక్షా ఎక్కాడు గెడ్డంవాడు "పోనీవోయ్ ..." మువ్వలు భారంగా కదిలాయి 'ఏం బేరం ... ఏంబేరం....' అన్నాయి. మూలిగాయి.

ఎటూగాని సెంటర్‌లో రిక్షా ఆపించుకుని దిగేశాడు గెడ్డంవాడు. రెండ్రూపాయల కాగితం ఇచ్చాడు. అంతకష్టానికి కనీసం నాలుగు రూపాయలు గిట్టాలి.

"శానాతక్కువ సార్!...."

"ఇంకెంతగా వాలేంరా?...." మందు నిషా కర్కశంగా పలికించి.

"బుద్ధిలేదునాకు"—అనుకున్నాడు కోటిగాడు. 'ఈ గెడ్డపు మనిషి మంత్రగాడో ఏమో—ఎంతగా చిత్రహింస చేస్తున్నాడు!'

"శానా—నుట్టు సుట్టినా సార్ ... యేం గిట్టదు సార్...."

"సరే—ఇదిగో ..."

మరో పావలా.

"అన్యాయంసార్ దరమాని కిత్తున్నట్టుంది కసం సూటంలేదు మీరు .."

"లెక్చెరిస్తావుగాబోలు ... ఇదిగో ....మరింక విసిగించొద్దు .. ఈకంట్రీ రిక్షాపుల్లర్స్....డామిట్ ...."

తూలుతూనే గారమై జనంలో కలిసిపోయాడు గెడ్డంవాడు.

కోపంరాదు కోటిగాడికి. అదో శాపం. ఎవరిమీదా రాదు. వచ్చినా తనమీద తనకే

'శ - నాకేబుద్ధిలేదు"—అని మనసులోనే లెంపలేసుకున్నాడు

ఆయాసం, నీరసం అలాగే ఉంది

అలవాటుగా పెడల్ వేస్తూ, మువ్వలు నీరసంగా మూలుగుతూండగా రెడ్డి బంకు దగ్గరికెళ్ళాడు

సోడా కొట్టించుకుని తాగాడు "యమ్మ—" అని తిట్టుకున్నాడు. సోడనో రిక్షానో. గెడ్డంవాడినో. తననేనో!

ఆ తరువాత ఒకరోజు మిట్ట మధ్యాహ్నం తారసపడ్డాడు గెడ్డంవాడు. తప్పించుకోవాలని చూశాడు కోటిగాడు. వీలుపడలేదు. యూనివర్శిటీదాకా అన్నాడు. ఈసారి కోటిగాడు ఏమరకుండా బేరం ముందే ఖరారు చేసుకోవాలనుకున్నాడు. రూపాయిన్నర చెప్పాడు పద్ధతి ప్రకారమైతే బేరం చేసేవాడుకాడు గాని, తప్పనిసరై బేరానికి దిగాడు గెడ్డంవాడు. రూపాయిస్తానన్నాడు. వదిలించుకుందామనుకునేంతలో కొత్త కుర్ర రిక్షావాడొకడు అటుగా వచ్చి—రూపాయికి తనొస్తానన్నాడు. రూపాయి వదులుకోవటం ఇష్టంలేకపోయింది. ఆ రంగుకాయితమ్ముక్క కోసంగెడ్డంవాణ్ణి యూనివర్శిటీదాకా ఈడవాల్సొచ్చింది.

దీపావళి పండగ దగ్గర పడింది. కోటిగాడి ఆశలు కోటిగాడివి డబ్బుకి కటకటగా ఉంది పత్రికల ఏజెంటు అర్జెంటుగా రమ్మని కబురు పెట్టాడు సాయంత్రం. ఆ వారం పుస్తకాలు మామూలుగా కన్నా లావుగా ఉన్నాయి. అట్టమీద మామూలు మాదిరి సినిమా స్టారు బొమ్మలేదు. ఐదారుగురు ఆడపిల్లలు దీపాలు వెలిగించే బొమ్మ ఏదో ఉంది.

"స్పెషలిష్యూ ....షాపులకి ఎక్కువ కాపీలెళ్ళాలి ..యిదిగో లిస్టు... వొకసారే తీసుకెళ్ళలేవు.... రెండు రౌండ్లెళ్ళాలి సాయంత్రంలోపల అంతా అయిపోవాలి స్పెషలిష్యూ కదా ...రెండ్రూపాయలెక్కువిస్తాను ."

"రౌండు రవుండ్లు కదసార్.... పదయిదన్నా యియ్యాల/..."

"మరో రూపాయిస్తా... యింకేం చెప్పొద్దు...."

పత్రికల్తో కదిలాడు. ఫుల్‌లోడు, దిగిలాగాల్సిందే రాత్రి అయిన బాలాసేపటికి షాపులు పూర్తయిపోయి. ఆఖరి బండిల్ రెడ్డి కొట్టుకి పలభై అయిదు కాపీలూ లెక్కచూసి అందివ్వటంలో చెయ్యి జారింది. పత్రికలు చెల్లా చెదురుగా కింద పడ్డాయి.

'ఏం కోటీ? " కళ్ళల్తో బిజీగా ఉండీ హెచ్చరికగా అన్నాడు రెడ్డి.

నీరసంగా ఉంది కోటిగాడికి. పత్రికలు మళ్ళీ సరిగా పేరుస్తున్నాడు తెరిచిన ఒకపేజీ చూసి, ఉలిక్కిపడ్డాడు మళ్ళీ మళ్ళీ చూశాడు.

కాస్త ఖాళీ అయింది రెడ్డి కొట్టు.

పత్రికలు అప జెప్పాడు.

ఒక కాపీ చేతిలోనే ఉంది. తెరిచిన పేజీ తెరిచే ఉంది.

"యో....యీనెవురూ?...."

"ఏది—ఆ ఫోటోనా?...."

"అవును ... యీ హోటా యెందు కేసినారు?"

"యెందుకైతే నీకెంరా? యే దాంతం మొగమూ....యేదీ .వార్ ... వార్ని....యీన్ని మనూరే నంట్రా.."

"ఆఁ! ... అయితే యేంది ... ఆయిన బొమ యెం కేసినారు?—

"యీనా వుండు ..." పత్రిక అందుకని పేజీలు తిరగేశాడు రెడ్డి విరునవ్వు నవ్వడు మనూరాయనే...యే దో కత రాశినాడు ... రెండువేల రూపాయలు బహుమానం వొచ్చింది!...."

యేందీ - "

"అవును—రెండు వేల రూపాయలు .. వార్ని సూద్రా కోటిగా .. యీ బొమ్మసూడు - యిదే ఆయ రాసిన కత .. యెవుడో నీమాదిరి రిక్షావాడిమీద రాసినా ..."

ఆత్రంగా పత్రిక అందుకని చూశాడు కోటిగాడు

అతనికి చదువురాదు.

ఆపేజీలో బొమ్మకేసి చూశాడు.

రెండు పేజీల మధ్యగా పెద్దగా -అతిశ్రమపడి రిక్షా తొక్కుతున్న ఒక బక్క మానవాకారంబొమ్మ ఉంది.

ఆ బొమ్మకి పైనా కిందా రెండు మూడు మానవ ముఖాల బొమ్మలున్నాయి

ఈ పెద బొమ్మ పైన ఏదో పేరుగా బోలు - వంకరటింకరగా రాసుంది.

"నిజంగా యిది .. ఆయిన్రాసింది నా?"

"అవున్రా యెర్రి మొకమా. మరి కతలంటే యేందనుకున్నావు?.... రెండువేల రూపాయలానికి ఈ జనం యిరగబడి సదవుతారు .. దీపావళి స్పెషల్ .. "

అర్థమయీకానిదాన లో అలాగే చాలాసేపు కదలకుండా మెదలకుండా ఉండిపోయాడు కోటిగాడు.

"యేందిరా పనిగినీ మాని ... పత్రికలు సదవాలనా యేటా? ..." అని హెచ్చరించాడు రెడి

మరో నిమిషానికి, రిక్షా ఎక్కి ఒక్క ఊపున తొక్కుతూ పకాలుమని నవ్వుతున్నాడు కోటిగాడు

మరి— ❋



అభ్యంతరం

"మీరు రెంటేళ్ళ అద్దె బాకీ వున్నారు తక్షణం మీరింకో ఇల్లు చూసుకోండి" అన్నాడు ఇల్లుగలాయన కుటుంబరావు

"కొత్త ఇల్లు చూసుకోవడానికేమీ అభ్యంతరం లేదండీ" అన్నాడు అద్దెకుంటున్న అప్పారావు

"మరి దేనికీ, అద్దె ఇవ్వడానికేగా" కోపంగా అడిగాడు కుటుంబరావు

-పవజ విశాఖపట్టణం

ఎలావచ్చిందో? ఎమ్వీఆర్

